

# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం



శుక్రవారం, అక్టోబర్ 18, 2024 పేజీలు : 4 వెల : 3


## ఆలయం పైనే కాదూ..

# మన విశ్వాసాలపైన దాడి



### చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్

**ఖమ్మం జిల్లా బ్యూరో, అక్టోబర్ 17 (తెలంగాణ కెరటం):** ఇటీవల భాగ్యనగరంలో ఒక ఆలయంపై జరిగిన దాడిని కొందరు ఆకతాయి చర్యగా భావిస్తూ సదరు సంఘటనను ఆషమాషి గా తీసిపడేస్తున్నారని, ఇది కేవలం ఆలయం పై మాత్రమే కాదు మన విశ్వాసాల మీద జరిగిన దాడి వంటిదని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజిగిరి ఎంపీ. ఈటెలరాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని 7వ డివిజన్ పరిధిలో గల ఖానాపురం ప్రాంతంలో గురువారం ఖానాపురం చత్రపతి శివాజీ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ

—మిగతా 3లో



## పెండింగ్ ఎల్ఆర్ఎస్

## దరఖాస్తులు పరిష్కరించాలి

### భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రిజిల్లా ప్రతినిధి, అక్టోబర్17 (తెలంగాణ కెరటం):** జిల్లాలో గ్రామ పంచాయతీ స్థాయిలో పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ పరిధిలోకి వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను రోజుకు కనీసం 10 దరఖాస్తులు పూర్తి చేసేలా

—మిగతా 3లో

# కేటీఆర్ కు మతి భ్రమించింది..

- ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం
- ప్రజా శ్రేయస్సే ప్రథమ కర్తవ్యం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి
- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్





**ఖమ్మం టౌన్, అక్టోబర్ 17 (తెలంగాణ కెరటం):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయంకేటీఆర్ మానసిక పరిస్థితి సరిగలేదని,ఆయన అధికార అహంకారం,డ్రగ్స్ నుండి బయటపడటానికి విత్ డ్రాల్ తో ఇబ్బంది పడుతున్నాడని డ్రగ్స్ ఉపయోగం కోసమే కేటీఆర్ అమెరికా పర్యటన.. నాడు మా ముఖ్యమంత్రి మిమ్మలని వైట్ చాలెంజ్ కి సవాల్ చేస్తే ఎందుకు రాలేదు? గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వానికి బుడిబుడి అడుగు లేస్తోంది, ఇప్పుడే బారసాల అయింది అని చెప్పిన మీరు10నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శలు చేసే కేటీఆర్ పదేళ్ల మీపాలన తాలూకు ఆర్థిక విద్వంసం నుండి రాష్ట్రాన్ని బయటవేయడానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, కాంగ్రెస్ వచ్చాకనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది మీకు కనిపించడం లేదా? మహిళలకి ఉచిత బస్సు,గ్యాస్ సిలెండర్, పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ కనిపించడంలేదా?అనేక ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుంది. మీకాలం లో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు కానీ మొన్ననే 11 వేల ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం జరిగింది. కేసుల గురుంచి కొంత మంది నాయకులు

—మిగతా 2లో

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**బోనకల్ మండలం, అక్టోబర్ 17 (తెలంగాణ కెరటం):** మండలంలోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చెక్కులను అందించారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన ఎం.చిట్టిబాబుకు, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మల్లయ్యకు, రామాపురం గ్రామానికి చెందిన జి.లక్ష్మికి, చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన విమలమ్మకు ఈ చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, సురేష్, రాంబాబు, మురళీ, కృష్ణ, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, యోహాను, సతీష్ తదితరులు ఉన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్17 (తెలంగాణ కెరటం):** ఆదికవి వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా పోలీస్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సత్పరుషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు పాల్గొన్నారు.

**ఐడిఓసి కార్యాలయంలో..**

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిరా, కలెక్టరేట్ పరిపాలన అధికారి రమాదేవి, బీసీ సంఘ నాయకులు మురికి వెంకన్న, భోగా నందకిషోర్, ఉలవల రాములు, గట్టెశం, కోడుమూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇది మాటల ప్రభుత్వం

- ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్
- రైతుబంధులేదు.. కౌలురైతు ఊసే లేదు..
- అయినా 10 నెలల్లో 49 వేల కోట్ల అప్పు
- మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 (తెలంగాణ కెరటం):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని 10 నెలలు గడిపోతున్నా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. గురువారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 10 నెలలైనా.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు మాత్రం ఊసే లేదని.. అన్నారు. సర్కారు మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప.. చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఈటల.. వరదల్లో ఇళ్లు కొట్టుకుపోయిన బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు అందించాలని డిమాండ్ చేశారు. వసూళ్ల పర్వానికే హైడ్రా హైడ్రామా తప్ప.. ప్రజలకు ఒరిగేదేమి లేదని మండిపడ్డారు. ఇప్పటివరకు కేంద్రం నుంచి రూ.49వేల కోట్ల అప్పు తీసుకుని ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఖమ్మం వరద బాధితులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్ కు మతి భ్రమించింది..

(మొదటి పేజీ తరువాయి..)



మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వంలో బయటకు రావడానికి ప్రజలు భయపడ్డారు మీరు అనేక మంది మీద అక్రమ కేసులు పెట్టిన చరిత్ర మీది,మా ప్రజా ప్రభుత్వం వచ్చినాక ఒక్క అక్రమ కేస్ కూడా నమోదు కాలేదాని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వర రావు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం పది నెలల ఈ పది నెలల కాలంలోనే ప్రజలకు కావాల్సిన అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల క్రింద 56 వేల కోట్లు అప్పు తీర్చడమే కాకుండా సమాంతరంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. కెసిఆర్ బయటకు రాడు కేటీఆర్,హరీష్ లు ప్రభుత్వం మీద పసలేని విమర్శలు చేస్తున్నారు...గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ఢిల్లీలో మోడీ కాళ్ళకి మొక్కి ఎఫ్ఆర్బీఎం పరిధి దాటి ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసిన వీరు నేడు ప్రజా రంజకంగా సాకుతున్న పాలన మీద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉన్నదని,గత ప్రభుత్వం మేము ఖమ్మం లో ఒక బంక్ ముందు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసనగా బంక్ ముందు ధర్నా చేస్తే నాటి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గారి మీద, నా మీద,జిల్లా అధ్యక్షులు మీద కేసులు పెట్టిన మీరు కేసులు గురుంచి చెపుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది...ఈ ప్రజా ప్రభుత్వంలో ఎవరి మీద అక్రమ కేసులు నమోదు కాలేదు...ఇక నైనా కేటీఆర్,కెసిఆర్,హరీష్ లు బుద్ది మార్చుకొని ప్రభుత్వానికి సహాయంగా ఉంటూ నిర్మాణాత్మక సలహాలు సూచనలు ఇవ్వాలి అని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే దేశంలో మరే ప్రభుత్వం ఇవ్వని విధంగా నెల రోజుల్లోనే రైతులకు 18 వేల కోట్ల రుణ మాఫీ చేసింది. మరో 13 వేల కోట్లు రైతు రుణ మాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని,కొన్ని కారణాల వలన రుణ మాఫీ ఆలస్యం అవుతుంది కానీ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో చిత్తశుద్ధిగా ఉన్నది 18 వేల కోట్లు చేసాం మరో 13వేల కోట్లు చేస్తాం అని స్పష్టంగా చెపుతుంది. గతంలో వరదలు వచ్చినప్పుడు గత ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే వరద సహాయం ప్రకటించేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 16500 వేసింది వీరిలో కూడా కొన్ని టెక్నికల్ ప్రోబ్లం వలన ఆగినవి ఇవి కూడా త్వరలో వేస్తాం అని చెపుతున్నామని అన్నారు. నల్లమల్ల వేంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రైతుల కోసం రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు.ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేసింది త్వరలోనే పూర్తిస్థాయిలో అందరికీ రుణమాఫీ అందుతుందని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే రైతు భరోసా లేట్ అయ్యింది. త్వరలోనే పెంచి రైతు భరోసా ప్రభుత్వం వేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మైనారిటీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్, నగర కాంగ్రెస్ నాయకులు సత్యాల వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆలయం పైనే కాదు..
## మన విశ్వాసాలపైన దాడి

(మొదటి పేజీ తరువాయి..)








విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇది క్షమించరాని నేరమని, ఏ మతం కూడా మరో మతం మీద దాడి చేయడానికి ఒప్పుకోదని, పోలీసులు నిందితులపై ఉక్కు పాదం మోపాలని అన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయానికి నిలువెత్తు రూపం వీర శివాజీ, ఆయన విగ్రహం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. చత్రపతి శివాజీ వంటి వీర పురుషుడి గురించి భావితరాలకు ఒక సందేశం, ఒక స్ఫూర్తిగా ఈ విగ్రహం నిలుస్తుంది అన్నారు. అనేక మతాలకు భారతదేశం నిలయమని, ఇక్కడ అత్యధిక శాతం హిందువులు ఉన్నారని, కొంతమంది పిడికెడు మంది వ్యక్తులు ఈ దేశంలో అశాంతి రగిలించడానికి, విషపు బీజాలు నాటడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, వీటిపై కూడా పోలీసులు దృష్టి సారించాలని సూచించారు. కొంతమంది నాయకులు, కొన్ని పార్టీలు ఆలయం పై దాడి లాంటి ఉన్మాద చర్యలకు వాసటగా నిలుస్తున్నారని, ప్రశాంత వాతావరణంకు మారుపేరు గా ఉన్న భాగ్యనగరంలో ఇలాంటి చర్యలు అశాంతి ప్రభలే ప్రమాదాన్ని కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర ఇలాంటి విషయాలపై సంపూర్ణ సమాచారముందని, తగిన సమయంలో తగిన విధంగా స్పందించడం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ప్రముఖ డాక్టర్ శీలం పాపారావు, స్థానిక కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఖానాపురానికి సంబంధించిన వివిధ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు పార్టీల తీతంగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్
# పోటీలకు ఆహ్వానం

### భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, అక్టోబర్ 17 (తెలంగాణ కెరటం):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 న సంస్మరణ కార్యమాలు నిర్వహిస్తామని, ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువ ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగా పాల్గొనాలన్నారు. దీనిలో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవలి కాలంలో తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 x 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వోకు అందజేయాలన్నారు.

**ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు**

. మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు

. అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన

. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ

. ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలు

. సైబర్ నేరాలు ఈవ్టీజింగ్, ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాలి. మరిన్ని వివరాల కోసం 8712682121 నెంబర్ ద్వారా పీఆర్ఓను సంప్రదించాలన్నారు.

# మరి కొన్ని మసీదులకు ఆర్థిక సాయం



**ఖమ్మం టౌన్, అక్టోబర్ 17 (తెలంగాణ కెరటం):** ఇటీవల రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం నగరానికి చెందిన మొత్తం 63 మసీదుల అభివృద్ధి నిమిత్తం లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించిన నేపథ్యంలో చెక్కుల పంపిణీ సందర్భంగా గైర్ హాజరైన మసీదుల బాధ్యులకు గురువారం ఉర్దూగర్ షాది ఖానాలో ఇచ్చారు. కాగా, మరో 8 మసీదులకు కూడా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటే బాబా, ఖమ్మం ఉర్దూ ఘర్ షాది ఖానా డైరెక్టర్ సలీం ల ప్రాతినిద్యంతో లక్ష రూపాయలు చొప్పున నిధులు మంజూరయ్యాయి. వాటికి సంబంధించిన చెక్కులను మూడు లేదా నాలుగు రోజులలో పంపిణీ చేయనున్నారు. మంజూరుకు సంబంధించిన చెక్కులను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటే బాబా, ఖమ్మం ఉర్దూగర్ షాదిఖానా డైరెక్టర్ సలీం, మసీద్ జైన్ ఇమామ్ హాఫీజ్ జవ్వాద్ అహ్మద్, 38వ డివిజన్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ లు పంపిణీ చేశారు. అదేవిధంగా గాంధీచౌక్ ఈద్గా అభివృద్ధి నిమిత్తం 15 లక్షలు, రఘునాధపాలెం మండలంలోని బూడిదంపాడు గ్రామంలో గల ఖబరిస్తాన్ చుట్టూ ప్రహరీ గోడలకు నిమిత్తం పాతిక లక్షలను మంజూరు చేయాలని చోటేబాబా మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి, నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటేబాబా, ఖమ్మం ఉర్దూ ఘర్ షాది ఖానా డైరెక్టర్ సలీంలకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మసీదులకు చెందిన కమిటీకి సంబంధించిన బాధ్యులు పాల్గొన్నారు.



## దరఖాస్తులు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వ భూమి, కోర్టు కేసులు, ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉందా? అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లాలోని అందరూ తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు హామీలు అమలు చేయండి

రైతు భరోసాతో పాటు

కూలీ భరోసాను ఇవ్వండి

బికెఎంయు నాయకులు తాటి



**ఖమ్మం, అక్టోబర్17 (తెలంగాణ కెరటం):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీలను తక్షణం అమలు చేయాలని భారత్ ఖేల్. ముజూర్ యూనియన్ (బికెఎంయు) జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు మాత్రం పూర్తి స్థాయిలో అమలవుతుందని మిగిలిన గ్యారెంటీలపై ప్రభుత్వం దృష్టిసారించాలని ఆయన కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం గురువారం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్ జరిగింది. సమావేశంలో తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద మహిళా కూలీలకు ఏడాదికి రూ.19వేలు, వృద్ధులకు రూ. వేలు దిన్యాంగులకు రూ. ఉవేల నెలవారి సింధన్ ఇస్తామని హామీ ఇచ్చాడని హామీని నిలబెట్టుకోవాలన్నారు. నిరుపేదలకు ఎటువంటి పై తనివ్వకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి త్వరలో పోరాట కార్యవరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బికెఎంయు నాయకులు పగిళ్ల వీరభద్రం, రామలక్ష్మి పిల్లల రాంబాబు, భూక్యా సేనియా తదితరులు పాల్గొన్నారు.

# కఠిన చట్టాలు తేవాలి

హైదరాబాద్‌లో మహిళపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ నిరసన

ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద సఖిమహిళా మండలి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్17 (తెలంగాణ కెరటం)** ఖమ్మం జెడ్పీ సెంటర్లో సఖి జాతీయా మహిళా మండలి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. హైదరాబాదులో గచ్చిబౌలి ప్రాంతంలో ఒక యువతి ఉద్యోగం చేసుకొని ఇంటికి వెళ్లడానికిఎదురు చూస్తుండగా నెంబర్ ప్లేట్ లేని ఆటోలో ఇద్దరు యువకులు ఆ మహిళను ఎక్కించుకొని అత్యాచారాన్ని చేయడాన్ని సఖి జాతీయా మహిళా మండలి నేషనల్ ఫౌండర్ చైర్మన్ నరాల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. ఒక మహిళకు అర్ధరాత్రి స్వతంత్రం వచ్చినట్లుగా లేదు అనిపిస్తుంది. ఎందు కంటే మహిళలను బానిసలుగా చూస్తున్న తరం పోవాలి. కఠినమైన చట్టాలను పార్లమెంట్లో తీసుకొస్తే కానీ మహిళలపై అత్యాచారాలు మానభంగాలు ఆగవు ఇతర దేశాలలో మహిళలపై అత్యాచారాలు జరిగితే మానభంగాలు జరిగితే పబ్లిక్ లో నడిరోడ్డుపై ఏవిధంగా ఉరితీస్తారో ఆ విధమైనటువంటి చట్టాలను భారతదేశంలో తీసుకొని రావాలని సఖి జాతి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ అన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. మహిళపై అవమానాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలను మానభంగం చేసి ముక్క ముక్కలుగా నరికి సంచులలో కట్టి వేస్తున్నటువంటి సందర్భాలు ఎన్నో చూసాం. కాబట్టి మహిళలపై అత్యాచారాలు చేస్తే వెంటనే ఎన్కౌంటర్ చేయాలి. లేదా ఉరి తీయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాటీ నాగమణి, సిహెచ్ నాగమణి, దండమూడి గిరిజ, అనికా గౌరీ, రాయల సంధ్య, దామా స్వరూప, ఊటుకూరు సింధు, కేశవపట్నం రాజ్యలక్ష్మి, మహేశ్వరపు మాధవి, వేముల సీతక్క, కల్వకుంట్ల శాంతి, గెల్లా కృష్ణవేణి, దిరిషాల ఉమా, గంగుల శ్రీదేవి, యలమ కంటి అనసూయ, బల్లెం, స్వరూప, రణబోతుల ఉమా, ఎస్ నాగమణి, అబ్బూరి సింధు, పత్రి అనసూయ, చింతల సుజాత, దుగ్గిరాల కోటేశ్వరి, ఇటికాల లత, కె.కమల, ఇనగాల పద్మావతి పాల్గొన్నారు.

# ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు ప్రణాళిక



**భద్రాచలం, అక్టోబర్ 17 (తెలంగాణ కెరటం):** సీతారామచంద్రస్వామి కొలువైయున్న భద్రాచలానికి దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వస్తున్నందున దేవుని దర్శనం చేసుకొని గిరిజన ఆచార వ్యవహారాలు, సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సిద్ధం చేస్తున్న ట్రైబల్ మ్యూజియంను సందర్శించడానికి తగిన ప్రణాళికలు త్వరితగతిన ఏర్పాట్లు జరుగుతున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప నారాయణ రావుపేట గ్రామాలలో ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన నివాస గృహాలను, పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. దేశ విదేశాల నుండి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ట్రైబల్ మ్యూజియం సందర్శించుకొని ట్రైబల్ కల్చర్కు సంబంధించిన గిరిజన గ్రామాలను సందర్శించి రాత్రి బస చేయడానికి వారికి ట్రైబల్ కు సంబంధించిన ఏర్పాట్లు మాత్రమే కళ్ళకు కట్టినట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలోని ఇండ్లు పాతకాలంనాటి నిర్మాణం, ఇంటి పరిసరాలు ఇంటికి వేసే రంగులు అన్ని గిరిజన కల్చర్కు సంబంధించినవే ఉపయోగించాలని అన్నారు. ఈ గ్రామాన్ని సందర్శించే టూరిస్టులకు గిరిజన సంప్రదాయ ప్రకారం ఆహ్వానించడం, రాత్రి బస చేసేటప్పుడు గిరిజన వంటకాలకు సంబంధిం చిన వంటలనే వారికి రుచి చూపించాలని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. టూరిస్టులు వెళ్లిపోయేటప్పుడు గిరిజన సాంప్రదాయ ప్రకారము ఎలా మర్యాద చేస్తారో ఆ విధంగా వారికి సాంప్రదాయానికి సంబంధించిన అంశాలు తెలియజేసి పంపించాలని, వారు పడుకోవడానికి కూర్చోవడానికి తప్పనిసరిగా వెదురుతో తయారుచేసిన మంచాలు కుర్చీలు మంచెలు ఉండాలని, వంటకాలలో దుంప కూరలకు సంబంధించినవి ఆకు కూరలకు సంబంధించినవి అలాగే రాగి జావా జొన్న జావా లాంటి ద్రవపదార్థాలు అందించాలని అన్నారు. పల్లెలలోని సాంప్రదాయాలు గిరిజనుల వేషధారణ పూర్తిస్థాయిలో పాతకాలపుదే ఉండాలని అన్నారు. ఈ గ్రామానికి సందర్శించడానికి వచ్చే యాత్రికులు ఇక్కడి కట్టడాలు మరియు గిరిజన వంటకాలు ఆరగించి తిరిగి వెళ్ళేటప్పుడు సంతోషంగా వెళ్లే విధంగా అతిథి మర్యాదలు చేయాలని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రస్తుతం ఈ రెండు గ్రామాలే కాక పాతకాలపు నిర్మాణం ఉన్న ఇండ్లను గుర్తించి టూరిస్ట్ స్పాట్గా తయారుచేసి యాత్రికులు రోజంతా ట్రైబల్ కల్చర్ గురించి తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆ దిశగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గిరిజన వంటకాలకు సంబంధించిన రాగిజావ జొన్న జావా ఆరగించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్ కుమార్, ఐదు మండలాల తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.